రైల్వేస్టేషన్‌ను సందర్శించిన అధికారులు, ఎమ్మెల్యే

విశాలాంధ్ర - అనపర్తి : అమృత్ భారత్ పథకంలో భాగంగా అనపర్తి రైల్వే స్టేషన్ సుమారు రూ.25కోట్లతో అభివృద్ధి చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక రైల్వే స్టేషన్‌లో గజశక్తి బృంద సభ్యులు, రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ శ్రీనివాస్‌తో కలిసి రైల్వే స్టేషన్ సందర్శించారు. రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జ్, రైల్వే స్టేషన్ అభివృద్ధి పనుల గురించి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ బిక్కవోలు రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి చేయాలని రైల్వే అధికారులను కోరగా రెండవ ఫేజ్లో ఆ కార్యక్రమానికి కూడా చర్యలు తీసుకోనున్నట్టు స్పష్టమైన హామీ అధికారులు ఇచ్చారని ఎమ్మెల్యే చెప్పారు. గత ఎంపీ సోషల్ మీడియాలో కథలు చెప్పడం తప్ప చేసిందేమీ లేదని వ్యంగ్యంగా అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏపీలో రైల్వే స్టేషన్ల అభివృద్ధికి దాదాపు 9 వేల కోట్ల రూపాయలు కేటాయించిందని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), సిరసపల్లి నాగేశ్వర రావు, మేడపాటి సత్యనారాయణ రెడ్డి, వెంకన్న బాబు,కూటమి నేతలు పాల్గొన్నారు.

అచ్చంనాయుడును కలిసిన టీడీపీ టూమెన్ కమిటీ

విశాలాంధ్ర - కొవ్వూరు : రాష్ట్ర వ్యవసాయ శాఖ,సహకారం, మార్కెటింగ్, పశుసంవర్ధక, డెయిరీ డెవలప్‌మెంట్, ఫిషరీస్ మంత్రి కింజారాపు అచ్చంనాయుడుని కొవ్వూరు నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంతమణి రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళగిరి పార్టీ కార్యాలయంలో మంత్రిని టీడీపీ నేతలు మంగళవారం కలిశారు. కొవ్వూరు నియోజకవర్గం లోని తాజా రాజకీయ పరిస్థితులు, తదితర విషయాలను ఆయనకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం పరిశీలకులు గొర్రెల శ్రీధర్, కొవ్వూరు పట్టణ జనసేన అధ్యక్షులు రాము టీడీపీ నేతలు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు

చేసిన సేవలు గుర్తింపునిస్తాయి : ఎమ్మెల్యే మద్దిపాటి

విశాలాంధ్ర-దేవరపల్లి: ఏ ప్రభుత్వం ఉద్యోగి అయినా బదిలీ తప్పనిసరి అని అయితే ఉద్యోగంలో చేసిన సేవలు గుర్తింపునిస్తాయని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు దేవరపల్లి ఎస్ఐగా కే శ్రీహర్రావు బదిలీ సందర్భంగా మంగళవారం స్టేషన్ వద్ద జరిగిన సన్మాన కార్యక్రమానికి సీఐ బాల సురేష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, సీఐ బాలసురేష్ పలువురు పాత్రికేయులు ఎస్ఐ శ్రీహరిని ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీహరి రావు తండ్రి కర్రీ శ్రీకృష్ణమూర్తి, గోపాలపురం ఎస్ఐ సతీష్ , కార్యాలయ సిబ్బంది స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

జీవితంలో స్థిరపడాలంటే ఉద్యోగాల్లో నిలబడాలి : జ్యోతుల

విశాలాంధ్ర - జగ్గంపేట : జీవితంలో స్థిరపడాలి అంటే ఇప్పుడు వచ్చిన ఈ ఉద్యోగాల్లో నిలబడాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సూచించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ కాకినాడ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా మంగళవారం జాబ్ మేళా నిర్వహించారు. వికాస సంస్థ పిడి కరణం లచ్చరావు పర్యవేక్షణలో నిర్వహించిన ఈ జాబ్ మేళాకు 350 మంది హాజరవుగా 171 మందికి ఉద్యోగ అవకాశాలు పొందారు. ఉద్యోగాలు పొందిన వారికి నెహ్రూ నియామక పత్రాలు అందజేశారు. అనంతరం లచ్చారావును ఎమ్మెల్యే నెహ్రూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మారిశెట్టి భద్రం, గోకేడ రాంబాబు, కొత్త కొండబాబు, వీరం రెడ్డి కాశిబాబు, పాఠం శెట్టి మురళీకృష్ణ, ముసిరెడ్డి నాగేశ్వర రావు, బద్ది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మలికిపురం ఎస్ఐగా సురేష్ భాద్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - రాజోలు : మలికిపురం ఎస్ఐగా పివివిఎస్ఎన్ సురేష్ మంగళవారం భాద్యతలు స్వీకరించారు. నగరం నుంచి బదిలీపై మలికిపురం ఎస్ఐగా ఆయన వచ్చా రు. తొలుత ఆయనకు సిబ్బంది స్వాగతం పలికి అభినం దనలు తెలిపారు. ఆయన మాట్లా డుతూ స్టేషను పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా ప్రజలు సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తాను అన్నారు.

5 నెలల బాలుడికి రూ.10లక్షల సీఎం రిలీఫ్ ఫండ్

బాలుడి తల్లిదండ్రులకు చెక్కు అందజేసిన ఎమ్మెల్యే బండారు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలం వెదిరే శ్వరం మూలగూడెం కాలనీకి చెం దిన ఇళ్ల వెంకటేశ్వరావు, నాగలక్ష్మి దంపతుల 5 నెలల కుమారుడు అఖిల్ లివర్‌కు సంబంధించిన ప్రమాదకరమైన వ్యాధితో బాధపడుతున్నాడు. బాలు డుకు అందించే వైద్యం అతి ఖరీదు అవడంతో స్థానిక నాయకులు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దృష్టికి తీసుకుని వెళ్లారు. తక్షణం స్పందించిన అయన సీఎం రిలీఫ్ ఫండ్కు సిఫార్సు చేయగా ఆ బాలుడికి వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సాయంగా రూ.10 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును వెధిరేశ్వరంలోని అఖిల్ తల్లిదండ్రులకు అందజేశారు. ఎమ్మెల్యే వెంట బొక్క దుర్గ ప్రసాద్, చిట్టూరి శ్రీను, మాజీ ఎంపీటీసీ, కుడుపూడి వెంకట రమణ, రేషన్ డీలర్ కుడుపూడి ఏడుకొండలు, రాయుడు సత్యనారాయణ, మట్టపర్తి సత్యనారాయణ, చంద్రరావు పాల్గొన్నారు.

కమిషనర్ భావన అన్నక్యాంటీన్ల పరిశీలన

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ నగర పరిధిలోని అన్న క్యాంటీ న్లను కమిషనర్ భావన మంగళవారం పరిశీలించారు. ముం దుగా ఉదయం ఆరు గంటలకు రమణ య్యపేట బోట్ క్లబ్ ఆవరణలో ఉన్న అన్నక్యాంటీన్‌ను పరిశీలిం చారు. తాగునీటి సౌక ర్యంపై పలు సూచ నలు చేశారు. పెండింగ్ పనులు సత్వరం పూర్తి చేయాలని ఆదేశిం చారు. అక్కడి నుంచి కమిషనర్ డెయిరీఫారం రాజీవ్ గృహకల్ప సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్ వద్దకు వెళ్లి పరిశీలించి అధి కారులకు పలు సూచనలు చేశారు. అన్నమఘాటీ సెంటర్, సంతచెరువు ప్రాం తాల్లో ఉన్న అన్న క్యాంటీన్లను పరిశీలించారు. సంతచెరువు సెంటర్లో తాగునీటి సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని ఇంజినీరింగ్ అధికారులకు సూ చించారు. చివరిగా పిండాల చెరువు సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్‌ను కమిషనర్ భావన ఐఏఎస్ పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కమిషనర్ వెంట ఎంహెచ్ఓ పృథ్వీచరణ్, ఎస్ఈ సత్యకుమారి, ఈఈ మాధవి, డీఈలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కళాశాల అభివృద్ధికి సహకారం అందిస్తా

ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : ఎంతోమంది విద్యార్థులకు ఉన్నత విద్యను అందించి దేశ పౌరులుగా తీర్చిదిద్దిన ఆర్ట్స్ కళాశాలను సందర్శించటం ఎంత సంతోషంగా ఉందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆర్ట్స్ కళాశాలలోని అన్ని బ్లాక్‌లను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల లైబ్రరీలో సాంకేతిక విభాగాలతో పాటు 1600 శతాబ్దము నుంచి నేటి వరకు గత చరిత్ర వైభవాన్ని తెలుసుకునే విధంగా బుక్స్‌ను అందుబాటులో ఉంచి సంరక్షించటం ప్రశంసనీయమని అన్నారు. విద్యా సంపదను భవిష్యత్ తరాలకు అందించాలనే దృక్పథంతో ఇక్కడ చదువుతున్న విద్యార్థులతోనే డిజిటలైజేషన్ పద్ధతిని అనుసరిస్తున్నారని తెలిపారు. లక్ష పైన ఉన్న వివిధ రంగాలకు సంబంధించిన పుస్తకాల్లో ఇప్పటివరకు 40 వేలకు కళాశాలలో విద్యార్థులకు బిజినెస్ అండ్ ఎకౌంటింగ్ సిస్టం ఎలా చేయాలనే విధంగా థీరీ పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను కూడా విద్యార్థులకు అందించటం గమనించామని అన్నారు. ప్రస్తుతం కళాశాల అభివృద్ధికి మరో 40 అదనపు తరగతి గదులు దాతల సహకారంతో నిర్మించనున్నట్టు చెప్పారు. ఆర్ట్స్ కళాశాల అభివృద్ధికి పలు సమస్యలను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేష్ గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిరిం చనున్నట్లు పేర్కొన్నారు. కళాశాల నుండి జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణించే విధంగా ఫుట్‌బాల్, ఇతర క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు ఎంతోమంది విద్యార్థులు ఉన్నారని వారికి సరైన ప్రోత్సాహానికి గత ప్రభుత్వం అందించ కపోగా గ్రౌండ్లో ఉన్న క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయలేదని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో విద్యా రంగానికి సంబంధించి ఒకవైపు విద్యతో పాటు మరోవైపు క్రీడారంగంలో విద్యార్థులు రాణించే విధంగా ప్రోత్సాహం అందింస్తామని చెప్పారు. రుడాతో పాటు పలు సంస్థల సహకారం ఎంతో అవసరమని ఆ దిశగా ఆర్ట్స్ కళాశాల దినదిన అభివృద్ధి చెందే విధంగా తమ వంతు సహకారం అందిస్తానని శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు.

సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం: ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సాంఘిక సంక్షేమ హాస్టల్లో మౌలికకు వసతులు కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన ధర్నా చేపట్టి డిఆర్ఓ నరసింహులుకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతలపూడి సునీల్ అందజేశారు. సునీల్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలంటే సాంఘిక సంక్షేమ హాస్టల్లో తప్ప మరే పరిస్థితి ఉండదని దీన్ని దృష్టిలో ఉంచుకోని గత ప్రభుత్వాలు పుణ్యమా అని సాంఘిక సంక్షేమ హాస్టలను గాలికి వదిలేసిందని ఆయన విమర్శించారు జిల్లావ్యాప్తంగా ప్రధానంగా నిడదవోలు గోపాలపురం, కొవ్వూరు తదితర ప్రాంతాలలో హాస్టలు భవనాలు శిధిలావస్థకు చేరాయని వీటికి అనుగుణంగా నూతన భవనాలు నిర్మిం చాలని ఏఐఎస్ఎఫ్‌గా డిమాండ్ చేస్తున్నాం తెలియజేశారు . పెండింగ్‌లో ఉన్న మెస్చార్జీలు కాస్మెటిక్ ఛార్జీలు తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్టళ్లకు నిర్వహణకు ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు చేయాలని వారు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్లో ఖాళీగా ఉన్న వార్డెన్ కామాటి కుక్ వాచ్మెన్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని వారు కోరారు. మహిళల హాస్టల్ లో పరిధిలో భద్రత దృశ్య సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఎంద్రపాటి సునీల్, ఎస్ వివేక్, కే అనీష్, వై జీవన్, బి రాజు, జే జయంత్, బి దినేష్, తదితరులు పాల్గొన్నారు

రూ.2.58 లక్షల నిధులపై సమగ్ర విచారణ జరిపించాలి : కర్నాకుల

విశాలాంధ్ర - జగ్గంపేట : జగనన్న కాలనీకి మంజూరైన రూ.2.58 కోట్ల నిధులపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్ చేశారు. జగ్గంపేట దివాణం తోటలో సుమారు 3 వేల మందికి ఇచ్చిన ఇళ్ల స్థలాలు వద్ద ఆయన రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా కర్నాకుల మాట్లాడుతూ ఆ కాలనీలోకి వెళ్ళలేని పరిస్థితుల్లో ప్రజలు ఉన్నారని అవేదన వ్యక్తం చేశారు. మౌలిక వసతులు కల్పించ డంలో ప్రభుత్వ అధికారులు విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. జగనన్న కాలనీ కోసం గత ప్రభుత్వంలో మంజూరైన 2 కోట్ల 58 లక్షల 65 వేల రూపాయలను ఈ స్థలం మట్టితో అక్కడక్కడ తూతూ మంత్రంగా రోడ్లు వేసి బిల్లులు చేసుకున్నారన్నారు. గావెల్ మట్టి తరలించి జగనన్న కాలనీ డెవలప్మెంట్ చేశారని రికార్డుల్లో నమోదై ఉందన్నారు. కానీ ఇక్కడ మట్టిని తూతూ మంత్రంగా వేసి ఇన్ని కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచేశారని ఆయన విమర్శించారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి జగనన్న కాలనీ అభివృద్ధి కోసం కేటాయించిన నిధుల పై సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. అభివృద్ధి పేరుతో నిధులను పక్కదారి పట్టించిన ప్రభుత్వ అధికారులను వెంటనే అరెస్టు చేయా లని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల దఫా దఫాల ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కె సతీష్, జిల్లా నాయకులు దేశెట్టి సురేష్, రామలింగేశ్వరరావు, డాన్ శ్రీను, మంగ యమ్మ, జగనన్న కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలను వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదు

ఉప్పలగుప్తంలో మాలమహానాడు నిరసన

విశాలాంధ్ర - అమలాపురం/ఉప్పలగుప్తం : ఎస్సీ, ఎస్టీలను వర్గీకరణ చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకస్తూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జిల్లాలోని ఉప్పలగుప్తం మండలం మాల మహానాడు జేఏసీ కార్యకర్తలు నిరసన తెలియజేశారు. 341 ఆర్టికల్ ప్రకారం 2004వ సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీలను వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదని, మూడుబై నాలుగు వంతు మెజార్టీ పార్లమెంట్ సభ్యుల ఆమోదంతో పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి రాష్ట్రపతి ఆమోదంతోనే దీన్ని అమలు చేయడం సాధ్యమవుతుందని, ఐదుగురు సభ్యుల ధర్మాసనం 2004లో తీర్పు చెప్పింది. కానీ నేడు ఏడుగురు సభ్యుల ధర్మాసనం వర్గీకరణ చేసే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించడం ఎంతవరకు సమంజసం అని మాల మహానాడు జేఏసీ తరపున కార్యకర్తలు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం గతంలో హైదరాబాద్ పార్టీ ప్రచారసభలో ప్రధాన మంత్రి మోడీ మంద కృష్ణ మాదిగకి వర్గీ కరణ జరిగేలా చూస్తానని మీటింగ్లో హామీ ఇవ్వ డం పట్ల మోడీని పలువురు నాయకులు దయ్యబట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా 1997లో హైదరాబాదులో మాలల వర్గీకరణ జరగకుండా అప్పటి పివి రావు నేతృత్వంలో ఐదు లక్షల పైగా మాల మహానాడు నాయ కుల తో ధర్నా చేపట్టిన సందర్భంలో అప్పటి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గుర్రాలతో తొక్కించి ఉద్యమాన్ని అణచివేసే క్రమంలో మరణించిన మాల మృతవీరులను గుర్తు చేసు కుంటూ సుప్రీంకోర్టు తీర్పునకు నిరసన తెలియజేయడానికి ఉప్పలగుప్తం మండలం నుండి 11వ తేదీ ఆదివారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు అమలాపురం రావాలని మాల మహానాడు జేఏసీ తరఫున కోరారు. వ్యతిరేకంగా ఫీల్ వేయడానికి మాల మహానాడు జేఏసీ సిద్ధంగా ఉందని నాయకులు తెలిపారు. తదుపరి మండలరెవెన్యూ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాలమహా నాడు అధ్యక్షులు జల్లి శ్రీనివాస్, పెయ్యిల పరుశురాముడు, చింతా రామ కృష్ణ, అయితా బత్తుల ఉమా మహేశ్వ రావు, కొంకి వెంకట బాబ్జి, పెట్టా అప్పారావు, పెయ్యిల రాజ్ కుమార్, తాళ్ల లలిత రవి, జొన్నాడ చిన్ని, దేవరపల్లి రాంబాబు, పోల్నాటి వెంకటేశ్వరరావు, అయితాబత్తుల సువర్ణ రాజు, వస్కా మల్లేశ్వరరావు, పెయ్యిల కొండ, ధోనిపాటి అశోక్ చక్రవర్తి, గెద్దాడ బుద్ధరాజ్, మెండి డేవిడ్ రాజ్, పందు సత్యనారాయణ, సాపే రమేష్, పోలీనాటి భీమేష్, గిడ్ల రమేష్, రేవు రాజేష్, తాళ్ల శ్రీను, పెయ్యిల రమణ, బదుగు రాజు, నడింపల్లి సుబ్బరాజు, గోసంగి శ్రీను, కోటుం లోవరాజు, జనిపెళ్ల సంపత్, పినిపే కొండబాబు, ఆదినారాయణ పాల్గొన్నారు.

IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM

Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, NarayanaBhawan, Dabagardens, Visakhapatnam-530020

Case No.: O.A. 227/2024

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

Canara Bank (Erstwhile Syndicate Bank) Nagamallithota-II Branch, Kakinada District being represented by its Authorized Signatory

Vs

M/s. Royal Insulations, being represented by its proprietor Mr. Sri Raja Mukherjee

To:

D1: M/s. Royal Insulations, being represented by its proprietor Mr. Sri Raja Mukherjee residing atPlot No:5, Road No:2, FCI Colony, Sarpavaram, Kakinada, Andhra Pradesh.

D2: Mr. Raja Mukherjee residing at Plot No:5, Road No:2, FCI Colony, Sarpavaram, Kakinada- 533005, (Phone No: 9160764445), (PAN No.AGTPM3102C).

SUMMONS BYWAY OF PAPER PUBLICATION

WHEREAS, OA/ 227/2024 was listed before Hon'ble Presiding Officer/ Registrar on 13.08.2024

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs. 28,82,760.95/- (application along with copies of documents etc. annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-

(I) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;

(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties:

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;

(v) You shall be liable to account for the sale proceeds realised by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest oversuch assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on 13.08.2024 at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

15/07/2024

Assistant Registrar
Debts Recovery Tribunal, Visakhapatnam.

అక్రమంగా తరలిస్తున్న బియ్యం స్వాధీనం

విశాలాంధ్ర - రావులపాలెం : అక్రమం గా తరలిస్తున్న బియ్యాన్ని మంగళవారం విజిలెన్స్ అధికారులు రావులపాలెం మండలం చొప్పెల్ల గ్రాం తంలో పట్టుకున్నారు. షాపు యజమాని అన్యం సత్యనారాయణ, ఆటో యజమాని రొక్కాల సురేష్ పై కేసు నమోదు చేశారు. దాదాపు రెండు లక్షల విలువ గల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు విజిలెన్స్ సబ్ ఇన్స్పెక్టర్ టీ జగన్నాథ్ రెడ్డి తెలిపారు. ఈ దాడులలో డీసీటీవో నవీన్ కుమార్. సివిల్ సప్లై అధికారులు ఉన్నారు.

ఎస్ఐ అప్పారావు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - పెరవలి : నిడదవోలు నుండి బదిలీపై అప్పారావు పెరవలి ఎస్ఐగా వచ్చారు. మంగళవారం అప్పారావు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పెరవలి ఎస్ఐగా పనిచేసిన మూర్తి బదిలీపై తణుకు వెళ్లారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

జేఎన్‌టీయూకేలో హెల్మెట్ వాడకంపై అవగాహన

విశాలాంధ్ర - కాకినాడ : జేఎన్‌టీయూకే ప్రాంగణంలో మంగళవారం ఉదయం యుసిఇకె ప్రిన్సిపాల్ ఆఫీస్ సెమినార్ హాలులో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, యుసిఇకె ఎన్ఎస్ఎస్ యూనిట్-1, యూనిట్-2 సంయుక్త ఆధ్వర్యంలో 'ద్విచక్ర వాహనాలు నడిపేటపుడు హెల్మెట్‌ల వాడకం'పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 5వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ షేక్ షిరీన్ విచ్చేయగా, గౌరవ అతిథులుగా యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్స్ ప్రొ యువి రత్నకుమారి, ప్రొ కె మీరా సాహెబ్, కాకినాడ ఆర్‌టిఓ బి మురళీకృష్ణ, కాకినాడ ట్రాఫిక్-1 సిఐ రమేష్‌లు విచ్చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి షేక్ షిరీన్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలను నడిపేటపుడు హెల్మెట్‌లను ధరించాలని, హెల్మెట్‌ను ధరించడం ద్వారా సురక్షితంగా తమ గమ్యాన్ని చేరుకోవచ్చునన్నారు. ప్రస్తుత తరుణంలో యువత ఆధునికంగా కనిపించేందుకు హెల్మెట్‌లను వినియోగించడం లేదని, భద్రతకు ప్రాముఖ్యతనిస్తూ హెల్మెట్‌లను తప్పనిసరిగా వినియోగించాలన్నారు. అనంతరం అతిథులు హెల్మెట్‌ను ధరించినపుడు ప్రమాదాలు సంభవిస్తే మెదడుకు గాయాలు కాకుండా ఎలా రక్షిస్తుంది, ఇండియన్ స్టాండర్డ్ ఇనిస్టిట్యూట్ (ఐఎస్ఐ) గుర్తింపు పొందిన హెల్మెట్‌లను ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యుసిఇకె ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌లు కె రమణాజీ, ఎంవిఎస్‌వి.కిరణ్మయి, ప్యానెల్ అడ్వకేట్‌లు డా వై వసంత, జి సునీల్ కాంత్, న్యాయవాది పి యేసుబాబు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌లు ఎం కళాజ్యోతి, డి శ్రీకాంత్‌బాబు, మండల న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధులు, ట్రాఫిక్ పోలీసులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

శతాబ్ది డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

విశాలాంధ్ర - కొత్తపేట : కొత్తపేట శతాబ్ది డిగ్రీ కళాశాలలో ఈనెల 9వ తేదీన మెగా జాబు మేళ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కట్టా నాగమోహన్ తెలిపారు శతాబ్ది డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో గ్లోసరీ సాఫ్టెక్ సంస్థ ద్వారా పలు కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. టెక్ మహీంద్రా, సింధు బ్యాంక్, హెట్రో మెడ్ ప్లస్, అపోలో కార్పోన్, పుజ్జోలోన్, శ్రీకృష్ణ ఫార్మా, ఇసుజు రాక్ మెన్, హుండాయ్, డిక్సోన్ చెందిన ప్రతినిధులు అభ్యర్థులను ఇంటర్వ్యూ చేస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇంటర్వ్యూలో పాల్గొనే అభ్యర్థులు ఇతర కళాశాలలకు చెందిన వారు కూడా జాబ్ నెలలో పాల్గొన వచ్చునని తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 9వ తేదీన ఉదయం 9 గంటలకు తగు సర్టిఫికెట్లతో కళాశాలకు రావలసిందిగా తెలిపారు. జాబ్ మేళాను శాసనసభ్యులు బండారు సత్యానందరావు, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రెడ్డి సుబ్రమణ్యం ప్రారంభిస్తారని తెలిపారు.

స్కిల్ శిక్షణ కోసం దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - కాకినాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యములో, కాకినాడ జిల్లాలో స్కిల్ హబ్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ ఫర్ ఉమెన్స్‌లో శిక్షణ కోసం యువతి యువకులకు కోర్సులకు దరఖాస్తు చేసుకోవాల్సినదిగా జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో కోరారు. ఇంటర్, డిప్లొమా, డిగ్రీ అర్హత కల్గి, 18 నుండి 30 సంవత్సరాలు మధ్య వయస్సు కల్గిన వారు జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్సుకు, 10వ తరగతి, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, బిటెక్ విద్యా అర్హత కల్గి 18 నుండి 40 సంవత్సరాలు వయస్సు కల్గిన వారు కస్టమర్ కేర్ ఎక్యూటీవ్ డొమెస్టిక్ నాన్ వాయిస్ (కంప్యూటర్ కోర్సు) కోర్సు కొరకు యువతి, యువకులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయా కోర్సు లందు, ఉచిత శిక్షణ ఉపాధి కల్పిస్తున్నామని ఇతర వివారలుకు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ జె శివరామకృష్ణ మొబెల్ నంబర్ 9010737998 సంప్రదించవచ్చని సదరు ప్రకటనలో పేర్కొన్నారు.

లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - పిఠాపురం : స్థానిక జగ్గయ్య చెరువు నాంచారమ్మ కాలనీలో మం డల్ లీగల్ సర్వీసెస్ అథా రిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. జిల్లా కోర్టు ఆదేశాల మేరకు స్థానిక జగ్గయ్య చెరువు వద్ద నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో జూనియర్ సివిల్ జడ్జి ఎం విజయ రామేశ్వరి పర్యవేక్షణలో అక్కడ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ వై వినయ్, దుర్గాకుమారి, ఏఎన్ఎం సుజాత, ఆశా కార్యకర్త వరలక్ష్మి, 21వ వార్డు కౌన్సిలర్ కావడి పోసయ్య, ఏజీపీ శాఖ నాగేశ్వరరావు, న్యాయవాదులు బిఏకే ఈశ్వర బాబు, జీఎస్ భాస్కరా చార్యులు, పట్టణ పోలీసులు, లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

అక్టోబర్ 3 నుంచి శ్రీదేవి అమ్మవారి వార్షికోత్సవాలు

విశాలాంధ్ర - అమలాపురం : స్థానిక శ్రీదేవి మార్కెట్లో వెలసిన శ్రీదేవి అమ్మవారి 45 వార్షిక మహోత్సవాలను అక్టోబర్ 3 నుంచి 15 వరకూ వైభవంగా నిర్వహించనున్నామని శ్రీదేవి ఉత్సవకమిటీ అధ్యక్షులు గంగాబత్తుల రాంబాబు తెలిపారు. మంగళవారం శ్రీశ్రీదేవి అమ్మ కళ్యాణమండపంలో జరిగిన ఉత్సవ కమిటీ సమావేశంలో ఈ మేరకు ఆయన ప్రకటించారు. 13 రోజులు పాటు ప్రతిరోజూ అవతారం అలంకరణలు, చండీయాగం, ప్రతిరోజూ అన్నదానాలు, రాత్రి వేళల్లో రాష్ట్ర, జాతీయ స్థాయి సాంస్కృతిక కార్యక్రమాలు, అద్భుతమైన విద్యుత్ అలంకరణలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ 16 (బుధవారం) విశేషమైన రీతిలో అమ్మవారి ఊరేగింపు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఊరేగింపులో రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాల నుంచి ప్రముఖ కళాబృందాలు పాల్గొంటారని, విభిన్న రీతిలో బాణాసంచా ప్రదర్శన వుంటుందని తెలిపారు. ఈమేరకు శ్రీదేవి ఉత్సవకమిటీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారని, భక్తులంతా గమనించి, కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఎస్ఐ మౌనిక బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - పెద్దాపురం : పెద్దాపురం సబ్ ఇన్స్పెక్టర్ మౌనిక మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా సామర్లకోట ఎస్ఐగా పని చేస్తున్న మౌనికను ఇక్కడ ఎస్ఎస్ఐగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు ఆమె పెద్దాపురం ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు.

PPBEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR: AT GUNTUR
(Application For Reference of a Dispute to Arbitation)

Dispute No.20/2023

Between:
M/s. AUDIRAM CHIT FUNDS PVT. LTD., Guntur, rep. by its Foreman - Disputant

and

Utala Peddi Raju & others - Opponents
Opponent No.3: Mr.Koppisetty Venkata Ramana, S/o Satyanarayana Age 57 Years, residing at D-No-D20/141, Reserve police line, Bhanugudi Junction, Kakinada-533003, East Godavari District.

Please take notice that the above dispute is filed against **Opponent No.3** of you and others for recovery of rates **Rs.4,30,250/-(Rs.Four Lakhs Thirty Thousand Two Hundred Fifty Rupees Only)** and the same is posted on **27-08-2024** for the appearance of you before the Hon'ble Deputy Registrar of Chits, Guntur at **10.30 A.M**. Either in person or through an Advocate. If you fail on that day the matter will be herard and dicided exparty basis on the material available.

(B the order of the Deputy Registrar of Chits)

M/s.Audiram Chit Funds Pvt Ltd,
Guntur
Rep. By its Legal Officer

పునర్వైభవ దిశగా అన్న క్యాంటీన్

విశాలాంధ్ర - ముమ్మిడివరం : గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో మూతపడిన అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించే పనులు త్వరితగతిన జరుగుతున్నాయి. 2014-19 మధ్య అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించిన అన్న క్యాంటీన్లు ఎంతో ప్రజాదరణ పొందాయి. పేదవారికి తక్కువ ధరకే శ్రేష్టమైన భోజనం అందించడంతో ఎంతో మంది రోజూ కడుపు నిండా భోజనం చేసేవారు. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్న క్యాంటీన్లను ఎటువంటి కారణం లేకుండా మూసివేశారు. దీంతో ఎంతో మంది పేదలకు, నిరాశ్రయులకు నోటి ముందు కూడు లాగేసినట్టు అయింది. అప్పట్లో ఈ నిర్ణయం విమర్శల పాలైనప్పటికీ అప్పటి జగన్ ప్రభుత్వం అస్సలు వెనక్కి తగ్గలేదు. కేవలం అంతకు ముందు ప్రభుత్వం మొదలెట్టిన పథకం అనే ఒకే ఒక కారణంతో వాటిని మూసివేయడంతో విలువైన ప్రజాధనం కూడా వృధా అయింది. చాలా చోట్ల అన్న క్యాంటీన్ భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయి. అయితే మొన్న జరిగిన ఎన్నికల్లో మళ్ళీ కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే అన్న కాంటీన్లను మళ్ళీ ప్రారంభించాలని నిర్ణయం తీసుకోవడంతో అస్తవ్యస్తంగా తయారయిన అన్న క్యాంటీన్ భవనాలకు మరమ్మత్తులు చేస్తున్నారు. ఆగస్టు పదిహేనో తారీఖున రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు.

జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్‌కు రూ.1,00,800 విరాళం

విశాలాంధ్ర - గండేపల్లి : జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్‌కు జగంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతులమీదుగా గండేపల్లి మండలం జెడ్ రాగంపేట గ్రామానికి చెందిన టీడీపీ నేత కంటే సురేంద్ర 1,008,00 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలకు నా వంతు సహాయంగా ఈ ఆర్థిక సహాయం అందజేశానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శిగా ఎస్వీఎస్ అప్పలరాజు, జెడ్ రాగంపేట సర్పంచ్ కందుల చిట్టిబాబు, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్తకొండబాబు, గండేపల్లి మాజీ జడ్పిటిసి సభ్యులు బాబ్జి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సుంకవిల్లికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పరామర్శ

విశాలాంధ్ర - గండేపల్లి : జగ్గంపేటలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరిగిన అన్న క్యాంటీన్ కార్యక్రమంలో పాల్గొని తన స్వగ్రామం గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామానికి బయలుదేరిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ(యల్లమిల్లి సీఎం) మార్గమధ్యలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. హుటాహుటిన జగ్గంపేట సాయి హాస్పిటల్‌కు తరలించారు. కుడివైపు తుంటి భాగం విరిగిపోవడంతో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సాయి హాస్పిటల్‌కి వెళ్లి యల్లమిల్లి సీఎంను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు. రేపు ఉదయం శస్త్ర చికిత్స చేస్తామని డాక్టర్లు తెలియజేశారు. మారిశెట్టి భద్రం, ముండ్రు ఎర్రబాబు, మండపాక అప్పన్నదొర, మారిరెడ్డి కృష్ణార్జున, మద్దిపూడి వీర వెంకట సత్యనారాయణ, దేవిశెట్టి బాబ్జి, సుంకవిల్లి సాయిబాబా, పాక అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఈ పంట నమోదు చేసుకోవాలి : ఏవో

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని రైతులు తప్పని సరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని జగ్గంపేట మండల వ్యవసాయాధికారి శ్రీరామ్ కోరారు. మండలంలోని మల్లిసాలలో హార్టికల్చర్ సిబ్బంది అసమ్ అధ్యర్యంలో వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న రైతులందరూ అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్, పంట రుణాలు, పంట నష్ట పరిహారం, క్రాప్ ఇన్సూరెన్స్, సబ్సిడీ పై విత్తనాలు పంటివి రావాలంటే ఖచ్చితంగా ఈ పంట నమోదు చేసుకోవాలన్నారు. ఈ పంట నమోదు చేసుకోకపోతే ఈ పథకాలకు అనర్హులని తెలిపారు. ఈ పంట నమోదుకు కావాల్సిన పత్రాలు అప్లికేషన్, ఆధార్ కార్డ్1 బి, బ్యాంక్ అకౌంట్, ఫోన్ నంబర్ పట్టుకుని దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రం వద్ద నమోదు చేసుకోవాలని తెలిపారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లుగా గ్రామాల్లో మౌలిక వసతులు పూర్తిగా కుంటి పడ్డాయని, గ్రామాల్లోకి వెళ్లేందుకు సరైన రోడ్డు మార్గం లేక, త్రాగేందుకు రక్షిత మంచినీరు లేక గ్రామీణ ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని, దసలవారీగా అన్నిటిపై ప్రత్యేక దృష్టి సారించి మౌలిక వసతులు కల్పించేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికపై ప్రణాళికలు సిద్ధం చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురం మండలం తాడిపూడి గ్రామంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ప్రస్తుతం ప్రజలకు సీజనల్ వ్యాధులు సోకే కాలమని, గ్రామ వీధుల్లో బ్లీచింగ్ చల్లించి, డ్రైనేజ్ ఏర్పాటు చేసుకోవాలని, రక్షిత మంచినీరు ప్రజలకు అందించాలని ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఇబ్బందులు ఉంటే ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకు స్థానిక నాయకులను కోరారు. గ్రామ అధికారులు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామంలో ఉండే సమస్యలను గుర్తించి వాటి పరిష్కార దిశగా దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ ముదునూరి వెంకటరాజు(గబ్బర్ సింగ్), కరుటూరి నరసింహారావు, పెనిశెట్టి భీమరాజు, వాకాడ గంగాధర్, కుసంపూడి రామకృష్ణరాజు (బాబు), కుసంపూడి రమేష్ రాజు, పెరిచర్ల సత్యనారాయణ, పత్తిమట్ల శ్రీనివాస రాజు, దండు రాంబాబు, అంబటి శ్రీనివాసరావు, పాలంగి రవిచంద్ర, మట్ట బుజ్జి, యుజ్జవరపు శ్రీహరి, త్రినాథ్ పాల్గొన్నారు.

ఘనంగా జక్కంపూడి రామ్మోహన్‌రావు జయంతి

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని సీతానగరం గ్రామ పంచాయితీ పరిధిలో మదర్ థెరిసా సెంటర్లో మంగళవారం ఘనంగా మాజీ మంత్రి స్వర్గీయ జక్కంపూడి రామ్మోహనరావు 71వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా రామ్మోహన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వైఎస్ నాయకులు ఒకరికి ఒకరు పంచుకుంటూ తమ దివంగత నేత స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహించి ఎనలేని సేవలు అందించి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి రామ్మోహన్ రావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు వెల్లడి

విశాలాంధ్ర - గోపాలపురం : అభివృద్ధి సంక్షేమ ఫలాలను అన్ని వర్గాలకు అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్దేశ్యమని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు తెలిపారు. మంగళవారం స్థానిక ఉప్పరగూడెంలో రూ నాలుగు లక్షలతో సిసి రోడ్లకు శంకుస్థాపన, రూ నాలుగు లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ రీ మోడలింగ్ చేపట్టిన భవనానికి ప్రారంభోత్సవం చేశారు. అదేవిధంగా మండలంలోని వెదురుకుంట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిర్మించిన ఆర్చిని రూఫ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలుపొందిన నియోజకవర్గ పరిధిలో గోపాలపురంలోనే అభివృద్ధికి కార్యక్రమాన్ని చేపట్టడం గర్వంగా ఉందని, తన హయాంలో నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఉప్పరగూడెం ఎంపీపీ ఎలిమెంటరీ స్కూలుకు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విధులు కుంటిలో జరిగిన కార్యక్రమాన్ని దూషించి ఆయన మాట్లాడుతూ నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని దేశంలో అన్ని వర్గాల ప్రజలు ఆయన అందించిన రాజ్యాంగాన్ని బట్టీ గుర్తింపు పొందుతూ, అదే రాజ్యాంగం ద్వారా పేద ప్రజలకు అభివృద్ధికి అవసరమైన రిజర్వేషన్లు ద్వారా సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసి సభ్యురాలు కాకులపాటి లలిత, ఎండీటీవో కె రమేష్, తహసీల్దార్ ప్రదీప్, సర్పంచ్ పైడి శిరీష తెదేపా మండలం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు రొంగల సత్యనారాయణ, వడ్లమూడి రమేష్ బాబు, తెదేపా సీనియర్ నాయకులు ఉండవల్లి సుభాష్ చంద్రబోస్, కొప్పాటి రాము, జెష్ట శ్రీధర్, మద్దిపాటి రమేష్, పిల్ల శరత్ బాబు, జెష్ట శ్రీనివాసరావు, వల్లభనేని విష్ణుమూర్తి, యంట్రప్రగడ మంగారావు, కొడవటి చిన్న వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ కూనపోని ప్రసాద్, జక్రియన్ రాజ్, అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశానికి అధికారులు డుమ్మా

అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే బత్తుల

విశాలాంధ్ర - సీతానగరం: సర్వసభ్య సమావేశానికి డుమ్మా కొట్టిన అధికారుల పై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మండలంలో సీతానగరం గ్రామంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న అధ్యక్షతన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు పాల్గొనాల్సి ఉండగా పలు శాఖల అధికారులు హాజరు కాకపోవడం పై ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ పి ప్రశాంతికి ఫిర్యాదు చేస్తామని అన్నారు. అలాగే హాజరు కాకపోవడం పై అధికారులు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. దీనిలో పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. వీరిలో రాపాక గ్రామంలో డంప్ యార్డ్ పై నాయకులు ప్రశ్నించగా తహశీల్దార్ ద్వారా సర్వే చేయించి డంప్ యార్డ్ ఒక స్థలాన్ని గుర్తించి త్వరలో ఏర్పాటు చేస్తామని అన్నారు. రోడ్లు భవనాలు శాఖ అధికారి మాట్లాడుతూ కొన్ని రోడ్లు నిధులు లేవని పై పనులు ముందుకు సాగడం లేదు అని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు వరకూ చురుకుగా ముందుకు సాగిన రోడ్డు పనులు ఇప్పుడు ఎందుకు సాగడం లేదు అని ప్రశ్నించారు. అలాగే చినకొండేపూడి, నాగంపల్లి గ్రామాల మధ్య అప్పన సాంబి వద్ద గల ద్వారం వద్ద తాత్కాలికంగా రక్షణ చర్యలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. స్పెషల్ అధికారి హాజరు కాకపోవడం పై అసహనం వ్యక్తం చేశారు. వచ్చే సమావేశానికి అన్ని శాఖల అధికారులు కచ్చితంగా హాజరుకావాలని ఆదేశాలు జారీ చేశారు. అన్ని పనులు రాబోయే రోజుల్లో కచ్చితంగా పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి చలమల సుజీరాజు, ఎంపీడీఓ కృష్ణ ప్రసాద్, ఇన్చార్జి తహశీల్దార్ మూర్తి, వైస్ ఎంపీపీ మదన్ బాబు, సురేష్ రాజు, ఎమ్ ఈవో స్వామి నాయక్, సర్పంచ్ కొండ్రపు ముత్యాలు, ఏ ఓ గోపాల్, ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాఖీ అవెన్యూస్ సంస్థ మోసం

-చంద్రిక అవంతిక ఫేజ్-2 బాధితుల ఆవేదన
-తమకు న్యాయం చేయాలని డిమాండు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : రాజానగరం మండలం చక్రద్వారబంధం గ్రామంలో రాఖీ అవెన్యూస్ సంస్థ చంద్రిక అవంతిక ఫేజ్-2 పేరుతో తమ వద్ద డబ్బులు కట్టించుకుని నిలువునా మోసం చేసిందని బాధితులు లబోదిబో మంటున్నారు. రాఖీ అవెన్యూస్ పేరుతో మొదటి వెంచర్ విజయవంతంగా చేయడంతో తాము రెండో వెంచర్‌లో ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు సుమారు 15 కోట్ల రూపాయల వరకు పెట్టుబడి పెట్టామని, ఇప్పటికీ నాలుగో సంవత్సరం వచ్చినా కనీసం పనులు పూర్తి చేయకుండా సంస్థ నిర్వాహకుడు వేణు రామయ్య తమను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో సంస్థలో పెట్టుబడి పెట్టిన బాధితులు మాట్లాడారు. ధవళేశ్వరానికి చెందిన మొదలి వ్యాఘ్రసుబ్బయ్య, చెన్నైకి చెందిన శ్రావణి, భీమవరానికి చెందిన నటరాజ్, మోహనరావు తదితరులు మాట్లాడుతూ మార్కెట్ కాలంలో చంద్రిక అవంతిక ఫేజ్%-%2లో అపార్ట్‌మెంట్లు పూర్తి చేసి ఇస్తామని చెప్పారని, ఇప్పుడు నాలుగో ఏడాది కూడా పూర్తవుతోందని అయినా నిర్మాణాలు చాలా వరకు ప్రారంభమే కాలేదన్నారు. రాజమహేంద్రవరం ఎవి అప్పారావు రోడ్‌లో ఉన్న రాఖీ అవెన్యూస్ కార్యాలయానికి వెళ్లినా తమకు సరైన విధంగా సమాధానం చెప్పడం లేదన్నారు. సంస్థ యజమాని వేణు రామయ్య ఎక్కడ ఉన్నారో తెలియడం లేదని, స్పందనలో ఫిర్యాదు చేసినా దాన్ని రాజానగరం పోలీస్ స్టేషన్‌కు పంపారని, పోలీసులు అతడి ఆచూకీ లేదని ఆ కేసును పక్కన పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధంగా సుమారు 35 మంది బాధులు 95 లక్షల నుంచి 10 లక్షల రూపాయలు తక్కువ కాకుండా తమ కుటుంబ సభ్యుల పేరుతో ఫ్లాట్లు రిజిస్ట్రేషన్లు చేయించుకున్నామని, తాము కట్టిన డబ్బులకు సంబంధించి సంస్థ వచ్చిన అన్ని రసీదులు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. తమ ద్వారా డబ్బులు కట్టించుకున్న దళారులు ఇదిగో పూర్తి చేస్తాం... అదిగో పూర్తి చేస్తాం అంటూ ప్రలోభాలకు గురిచేస్తున్నారన్నారు. అందమైన బ్రోచర్లు, ప్రముఖ యాంకర్‌తో విస్తృతంగా రెండో ఫేజ్‌కు ప్రచారం చేస్తే అంతా నిజమని తాము డబ్బులు కట్టి ఇప్పుడు పూర్తి మోసపోయామన్నారు. అయితే ఈ విధంగా డబ్బులు కట్టిన వారు సుమారు 130 మంది వరకు ఉన్నట్టు సమాచారం ఉందన్నారు. తమ వద్ద వసూలు చేసిన డబ్బుతో హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టి ఫామ్ ల్యాండ్ వ్యాపారం చేస్తున్నట్టుగా తెలుస్తోందన్నారు. రిటైర్డైన తరువాత కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవనం గడుపుతామనే ఉద్దేశ్యంతో చక్కదిద్ద బంధంలో ఫ్లాట్లు కొనుగోలు చేసామని తెలిపారు. కొంత మంది ఫ్లాట్లకు పూర్తిగా డబ్బులు చెల్లించేసామని, మరి కొంత మంది బ్యాంకుల ద్వారా రుణం తీసుకుని మూడేళ్ల నుంచి ఇఎంఐలు కడుతున్నామని వివరించారు. మేము చెల్లించిన డబ్బును తక్షణం మాకు తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని బాధితులు విజ్ఞప్తి చేశారు.

మహిళలకు ఉచితబస్ ప్రయాణం పునరాలోచించాలి

విశాలాంధ్ర - అమలాపురం : మహిళా ఉచిత బస్సు ప్రయాణం ప్రతిపాదన ప్రభుత్వం పునర్ సమీక్షించాలని కోరుతూ ఆగస్టు 12వ తేదీ వరకు ఆటో జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అని జిల్లాల కలెక్టర్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం అందజేయాలని ఆంధ్ర ఆటో వాలా యూనియన్-ఆటో జేఏసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ కె సత్తిబాబు పిలుపు నిచ్చారు. మంగళవారం ఆంధ్ర ఆటో వాలా యూనియన్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అమలా పురం కలెక్టర్ కార్యాలయం వద్ద యూనియన్ జిల్లా అధ్యక్షులు వాసంశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన జరుగు ఆటో జేఏసీ ఆందోళన కార్యక్రమానికి సత్తిబాబు హాజరై మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 6 లక్షల మంది ఆటో జీవనోపాధి పొందుతున్న ఉపాధి రంగం కార్మికులు. వారిపైన ఆధారపడి జీవిస్తున్న 30 లక్షల మంది రోడ్డున పడే ప్రమాద కర పరిస్థితి ఉన్నందున మహిళా ఉచిత బస్సు ప్రయాణం ప్రతి పాదన పునః పరిశీలన సాధ్య సాధ్యాల పైన రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయి పరిశీలన కొరకు రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని ఆంధ్ర ఆటో వాలా యూనియన్-ఆటో జేఏసీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు ఉందని సత్తిబాబు స్పష్టం చేశారు. ఆంధ్ర ఆటో వాలా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాషిన్ ఊటాల వెంకటేష్ మాట్లాడుతూ జిల్లా శాఖ తరుపున అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ వారి ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడికి, ఉపముఖ్య మంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్‌కు వినతి పత్రం అందజేస్తామని. ఆటో జేఏసీ నేతలు పిల్లల తొలిక తరుపున కార్యాచరణ ఉంటుందని వివరించారు. అధ్యక్షులు సత్తిరాజు, జిల్లా కార్యదర్శి సభ్యులు మాట్లాడుతూ రాజకీయాలు అయినా, పోరాటాలు అయినా ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు నుంచి జెండా ఎగురవేసిందని ఆ చారిత్రక నేపథ్యం రీత్యా తెలుపుటకు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు సమావేశం సమావేశం నిర్వహించి రాష్ట్ర స్థాయి ఉద్యమానికి తెరలేపి అండగా ఉందని దాన్ని దిక్సూచిగా ఆంధ్ర ఆటో వాలా యూనియన్ ఆటో జేఏసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ కెఫ్! కె సత్తిబాబు నేతృత్వం వహించి ముందుకు నడిపిస్తారని పేర్కొన్నారు. ఆగస్టు14న రెండోదశ కార్యక్రమానికి పిలుపు ఇవ్వడం జరుగుతుందని సహకార పొందుతూ సర్వీసుకు ఏర్పాటు చేసిన విధంగా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ పాసింజర్ & గూడ్స్ రవాణా వాహనాల ఓనర్స్ & వర్కర్స్ అధ్యక్షతన కలిసివచ్చే వారందరితో కలిసి రవాణా జేఏసీని ఏర్పాటు చేసి ముందుకు పోతామని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆంధ్ర ఆటోవాలా యూనియన్ ఆర్థిక కార్యదర్శులు వాసంశెట్టి శ్రీనివాస్ మోకా శ్రీను వారి ఉపాధ్యక్షులు ఎల్లమెల్లి వెంకటేశ్వరరావు, రాయుడు ప్రసాదు, నెల్లి వెంకటేశ్వరరావు, డివిజన్ కన్వీనర్ బొలిశెట్టి శంకర్, మట్టపర్తి నారాయణ, రామ చంద్రపురం డివిజన్ నుండి పెనుమర్తి బాబు, సుకుమార్, ఆకుమర్తి సూర్యారావు, వాసంశెట్టి వీర నాగభూషణం, దోనవోయిన మహేశ్వరరావు, చింతపల్లి సతీష్, పితాని సురేంద్ర, గంటిశెట్టి రాజు, మాగాపు ఈశ్వరరావు, సంది నరసింహమూర్తి, అలాగే టాటా మ్యాజిక్ యూనియన్ అధ్యక్షుడు కొక్కు వెంకటేశ్వరరావు, బొమ్మ పరసింద్ర, పండల కార్మికులు పాల్గొన్నారు.

డెంగీ వ్యాధులపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర - యానాం : యానాం ప్రభుత్వ ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు చెల్లించే వేతనం రూ.6000 నుంచి పదివేల రూపాయల వరకు పెంచేందుకు కృషి చేసిన పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావుని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. యానాం గవర్నమెంట్ హాస్పిటల్ ఆశ వర్కర్లు, సిబ్బంది. బాబు నిండా కార్బి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంలో ఆశ వర్కర్లతో మల్లాడి కృష్ణారావు మాట్లాడుతూ మీ ఏరియాలో ఉండే సమస్యలను మీరు మీ హాస్పటల్ పై అధికారులకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ఉండాలని సూచించారు. ఈ రోజుల్లో ప్రతి గ్రామాల్లో డెంగ్యూ ఎక్కువగా విజృంభిస్తుంది గ్రామాల్లో ఉండే ప్రజలకు డెంగ్యూ వ్యాప్తి చెందకుండా అవగాహన కల్పిస్తూ మీ ఏరియాలో ఉండే డెంగ్యూ కేసులను వారి పూర్తి డీటెయిల్స్ ఫోటోతో పాటు నా వాట్సప్ నెంబర్‌కి డీటెయిల్స్ పెట్టాలని అన్నారు. వారికి మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటానని, మీ సేవల ప్రజలకు మరింత అందుబాటులో ఉండే విధంగా చేయాలని ఆశా వర్కర్ సిబ్బందికి సూచించారు. ఈ విషయం మీద ఫోన్లో యానాం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ డిడి రవికాంత్‌తో మాట్లాడి డెంగ్యూ కేసుల విషయంలో సీరియస్‌గా తీసుకోవాలని సూచించిన పుదుచ్చేరి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు.

ప్రపంచ శాంతి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలి

విశాలాంధ్ర - రాజోలు : ప్రపంచ శాంతి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని జనవిజ్ఞాన వేదిక మలికిపురం మండలం అధ్యక్షుడు పివివి వర ప్రసాద్ కోరారు. హిరోషిమాడే సందర్భంగా మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురంలోని వివేకానంద ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో హిరోషిమా డే నిర్వహించారు. జనవిజ్ఞాన వేదిక మలికిపురం మండలశాఖ ఆధ్వర్యంలో యుద్ధాలు వద్దు-ప్రపంచ శాంతి ముద్దు, అణ్వాస్త్రాలు వద్దు అన్న ప్లకార్డులు ముద్దు అంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక మలికిపురం మండలం అధ్యక్షులు పివివి వర ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణానికి, దేశ మానవాళికి ముప్పుగా ఉన్న అణు ఆయుధాలు అవసరం లేదని, సైన్సును అభివృద్ధికి మాత్రమే వినియోగించాలని, వినాశనానికి కాదని మంగళవారం హిరోషిమా నాగసాకి ఉదంతాలు తెలియజేస్తున్నాయన్నారు. మూడవ ప్రపంచ యుద్ధం జరిగితే మొత్తం జీవరాసులంతా నాశనంఅవుతాయని అన్నారు. జన విజ్ఞాన వేదిక నాయకులు ఎస్ రమేష్ బాబు, ఉపాధ్యాయులు పద్మజ, ఫణికృష్ణ, కె సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి వాటర్ కూలర్ బహూకరణ

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని కాకినాడ గాంధీనగర్ శాఖ గ్రంథాలయానికి ఆర్యవైశ్య పూర్వ విద్యార్థుల సంఘం వారు గుడిమెట్ల రామకృష్ణ జ్ఞాపకార్థం రూ.20,000 విలువ గల వాటర్ కూలర్ ఓపీస్, టెట్ పోటీ పరీక్షల పుస్తకములను 6న బహూకరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ పాఠకులు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఉపయోగపడే వాటర్ కూలర్, పుస్తకములను బహూకరించినందుకు ఆర్యవైశ్య పూర్వ విద్యార్థుల సంఘం వారికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాశీ విశ్వనాథ్, లైబ్రేరియన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అకడమిక్ విద్యా విషయాలపై సమీక్షా

విశాలాంధ్ర - రాజోలు : స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాశాఖాధికారి నల్లి మనోహరం అధ్యక్షతన మంగళవారం ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపిసి మధుసూదనరావు, సిఎంఓ బోరుసు సుబ్రహ్మణ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన అకడమిక్ క్యాలెండరు ప్రకారం కాలనిర్ణయ పట్టికలు, పాఠ్యప్రణాళికలు, లెస్సన్ ప్లాన్స్, డైలీలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అటెండెన్సు ప్రతిరోజు నిర్ణీత సమయంలో వేయాలని సూచించారు. ఈ ప్రభుత్వంలో ప్రశంస పత్రాలు పెట్టు ప్రకారం పరీక్షలు, మెయింటెన్స్ చేయాలని సూచించారు. అలాగే ఈ వారంలో గురువారం నిర్వహించనున్న స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు నిర్వహణ ప్రశాంతంగా ఆధ్యాత్మికముగా జరుగాలని, ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పరియు మినిట్స్ సంబంధిత పోర్టల్‌లో నింపి ఈ కార్యాలయానికి అందజేయాలని సూచించారు.

టెంట్ హౌస్ నిర్వాహకులకు రుణ సదుపాయం కల్పించాలి

విశాలాంధ్ర - కొవ్వూరు : టెంట్ హౌస్ నిర్వహణలో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని టెంట్ హౌస్ నిర్వాహకులకు ప్రభుత్వం రుణ సదుపాయాలు కల్పించి తగిన ప్రోత్సాహాలను అందించాలని కొవ్వూరు టెంట్ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కే కోటేశ్వరరావు తెలిపారు. మంగళవారం కొవ్వూరు పట్టణంలోని జివిస్ రాజు కళ్యాణ మండపంలో కొవ్వూరు టెంట్ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని గౌరవాధ్యక్షులుగా బి కనకరాజు అధ్యక్షులుగా కే కోటేశ్వరరావు కార్యదర్శి సి హెచ్ దుర్గా ప్రసాద్ కోశాధికారి కె శ్రీనివాస్ ఉపాధ్యక్షులు బి సురేష్ సహాయ కార్యదర్శి కె సుధీర్ కుమార్ ఉప కోశాధికారి ఎన్ మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు టెంట్‌హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కళాకారులకు యాభై ఏళ్లకే పింఛన్లు మంజూరు చేయాలి

విశాలాంధ్ర - మామిడికుదురు : కళాకారుల వృద్ధాప్య పింఛన్లు రూ.6000లకి పెంచాలని, యాభై ఏళ్లకే పింఛన్లు ఇవ్వాలని కోరుతూ కోనసీమ వృత్తి కళాకారుల సాంస్కృతిక సంక్షేమ సంఘం కోరింది. ఈ మేరకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మంగళవారం రాజోలు ఎమ్మెల్యే దేవా వర ప్రసాద్‌కి అందజేశారు. రంగస్థలం వృద్ధ కళాకారుల స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని వారిని ఏదోవిధంగా ఆదుకోవాలని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. మండల స్థాయిలో కళాకారులకు కళాభవన్లు నిర్మించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అర్హులైన వారికి పాసు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు అడబాల సత్యనారాయణమూర్తి, కేశవపల్లి సర్పంచ్ యేనుము నాగు, ఆదినారాయణ, కుడిపూడి అర్జునరావు, సరిది బుజ్జి, కోటిపల్లి శ్రీదేవి, కాలం నిర్మల, కోదిపల్లి లక్ష్మి, మద్దూల సుశీల తదితరులు పాల్గొన్నారు.

అంధులకు స్మార్ట్‌విజన్ గ్లాసుల పంపిణీ

విశాలాంధ్ర - కాకినాడ : రోటరీ డిస్ట్రిక్ట్ గ్రాంట్ నిధులు, రోటరీ క్లబ్ ఆఫ్ కాకినాడ, రోటరీ క్లబ్ ఆఫ్ ఉనిటి, రోటరీ క్లబ్ ఆఫ్ అమలాపురం మరియు విజనరీ ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో మొత్తం మంది అంధులకు స్మార్ట్ విజన్ గ్లాస్లు పంపిణీ చేసే కార్యక్రమం డిస్ట్రిక్ట్ వైర్ విశ్వనాథ్ అధ్యక్షతన కాకినాడ ఎస్ఎంఆర్ రోటరీ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పూర్వ గవర్నర్ ఆదివి సుబ్బారావు దత్త, రోటరీ ఫౌండేషన్ డిస్ట్రిక్ట్ వైర్ రాజేంద్రప్రసాద్, విజనరీ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అవసరాల శ్రీనివాస్, రోటరీ క్లబ్ కాకినాడ అధ్యక్షులు పోలిశెట్టి ఈశ్వరరావు, కార్యదర్శి ఉదాల సత్యనారాయణ బుజ్జి పాల్గొని తమ చేతుల మీదుగా అంధులకు స్మార్ట్ విజన్ గ్లాసెస్ అందచేశారు. అనంతరం అతిధులు సభను ఉద్దేశించి మాట్లాడారు. స్మార్ట్ విజన్ ప్రాజెక్టు ప్రాముఖ్యతను వివరించారు. ప్రతిభ కలిగిన అంధులకు ఇచ్చేందుకు, వారి నూతన జీవితానికి జయదయార్, గోపాలకృష్ణ వర్మ, చెన్నుపల్లి ఎల్ఎల్ఎల్ లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. రోటరీ పాస్ట్ గవర్నర్లు ఎల్ సత్యనారాయణ టీక్కు డాక్టర్ ఎవిఎస్ రావు, వీరభద్రారెడ్డి, రోటరీ గవర్నర్ ఎలెక్ట్ డాక్టర్ వై కళ్యాణ్ చక్రవర్తి డిస్ట్రిక్ట్ కార్యదర్శి కళ్యాణ్, శ్రవణ్, సీనియర్ రోటేరియన్లు సత్తిరాజు, మహేంద్ర రావు రవికిరణ్, రమణ, రోటరీ క్లబ్ కాకినాడ పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు గోపు కాశీవిశ్వనాథ్, ఆరిగెల వెంకటేశ్వరరావు బాబీ, ఉనిటి రోటరీ క్లబ్ కార్యదర్శి వీర్రాజు, కోశాధికారి కిషోర్ రెడ్డి, అమలాపురం రోటరీ క్లబ్ ప్రెసిడెంట్లు, వాల్టెర్ రోటరీ క్లబ్ అధ్యక్షులు దేవానంద్, కార్యదర్శి ప్రసన్న, రోటరీ సభ్యులు, నగర ప్రముఖులు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అంధులు, వారి సంరక్షకులు పాల్గొన్నారు.

పోతులూరులో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర స్టూడెంట్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పోతులూరు మండల ప్రజా పరిషత్ ప్రాథమిక కొన్నత పాఠశాలలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర స్టూడెంట్ కిట్లు, బ్యాగులు, యూనిఫాం, షూస్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పంచాది వీరబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ఎందరో విద్యార్థులు ఇప్పుడు ఉన్నత మైన ఉద్యోగాల్లో చేస్తున్నారన్నారు. అలాగే మీరు కూడా బాగా చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బర్ల చక్రం, టిడిపి నాయకులు శెట్టి వెంకన్న బాబు, పసుపులేటి సత్యనారాయణ, నాగులపల్లి రాంబాబు, శెట్టి కృష్ణ, అధికారి, సిద్ధ దొర, బుడంకాయల రాంబాబు, పంచాది చంటిబాబు, బొంతు నాగేశ్వరరావు, టిడిపి, జనసేన బిజెపి కార్యకర్తలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయునికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - కొవ్వూరు. : కొవ్వూరు మండలం దొమ్మేరు హైస్కూల్లో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ఎడ్ల సత్యనారాయణ కొవ్వూరు ఏటిగట్టు రహదారి చెడిపి గ్రామం వద్ద రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాల పాలయ్యారు వివరాలకు వెళ్తే ..తాళ్లపూడి మండలం తాళ్లపూడి గ్రామానికి సత్యనారాయణ అనే ఉపాధ్యాయుడు రోడ్ ప్రమాదానికి గురయ్యారు. ఇసుక రవాణా ప్రారంభమైన నాటి నుండి కొవ్వూరు తాళ్లపూడి మధ్య గలా యేటి గట్టు రహదారి లో ప్రయాణం వాహన దారులకు ప్రమాద కరంగా మారింది. సింగిల్ రోడ్ లో ఇసుక లారీలు రోడ్డు పైకి తెచ్చిన బురద మట్టి తో మోటార్ బైక్ లు జారీ పోయే పరిస్థి నెలకొంది. ఇసుక లారీ లతో హెవి ట్రాఫిక్, ప్రయాణం ప్రమాదకరంగా మారింది. ఈ నేపథ్యం లోనే మంగళవారం ఉదయం డ్యూటీ కి హాజరయ్యేందుకు దొమ్మేరు స్కూల్ కి బయలు దేరిన ఆయన చిడిపి ప్రమాదకరమైన మలుపు వద్ద రోడ్ జారీ బైక్ లారీ క్రిందకు వెళ్ళిపోయింది. కాలికి తలకు బలమైన గాయం కాగా ఆయన్ని రాజమండ్రి ప్రవేటు ఆస్పత్రిలో చేర్చారు. ఏటీగట్టు వాసులకు ప్రమాదాల కు గురికాకుండా ప్రజలు క్షేమంగ్గా ఉండాలంటే ఏటీగట్టు రక్షణ గట్టుకు రివిటింగ్ చేయించాలన్న ఒకప్పటి ప్రతిపాదన తెర మీదకు తేవాల్సి ఉంది

సచివాలయం ఉద్యోగిని అదృశ్యం ఆందోళనలో కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : అమరవిల్లి గ్రామానికి చెందిన వాకా లలిత (25) అనే యువతి అదృశ్యమైన సంఘటన యు కొత్త పల్లి మండలంలో చోటుచేసుకుంది. ఈనెల మూడో తేదీ నుండి లలిత కనబడటం లేదని తొండంగి పోలీస్ స్టేషన్‌లో బంధువులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తొండంగి మండలం జీఎం పేట గ్రామంలో సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా ఉద్యోగం చేస్తున్న లలితకు అదే గ్రామానికి చెందిన వ్యక్తితో లలిత తండ్రి వివాహం చేసేందుకు మాటలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ తరుణంలో యువతి ఉద్యోగానికి వెళ్తున్నానని చెప్పి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు తెలుపుతున్నారు. తొండంగి నుంచి. తాను చనిపోతున్నానని అన్నయ్య త్రిమూర్తులకు మెసేజ్ పెట్టినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంటనే తన అన్న చెల్లికి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అని వచ్చిందన్నారు. తొండింగిలో పోలీసులకు ఫిర్యాదు చేసిన అనంతరం, బంధువుల ఇంటి వద్ద, బయట వెతుకులాట మొదలుపెట్టారు. ఇది ఇలాగా ఉండగా ఒక మహిళా ఉద్యోగిని కనబడటం లేదని ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు నామమాత్రంగా తీసుకొని పూర్తిస్థాయిలో వెతుకులాట మొదలు పెట్టలేదని తండ్రి ఆరోపణ చేస్తున్నారు. అదృశ్యమైన యువతి జాడ నేటికీ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నేరుగా విలపిస్తున్నారు.

వెంకన్న ఆలయానికి ఉచితంగా మొక్కలు అందజేత

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో వాడపల్లి గ్రామంలోనీ భక్తుల కోరికలు తీర్చే ఏడువారాల వెంకన్నగా ప్రఖ్యాతి గాంచిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి సుమారు యాభై వేల రూపాయలు విలువచేసే ఫల, పుష్ప, అలంకార మొక్కలను కడియం గ్రామానికి చెందిన యువ నర్సరీ రైతు వెన్నపు మణికంఠ స్వామి విరాళంగా పంపించారు. ప్రతి శనివారం స్వామివారి దర్శనానికి వెళ్లే ఆ యువ రైతు తన మోక్షిత్ నర్సరీ నుండి స్వామివారికి మొక్కలు విరాళంగా అందజేయాలనుకుంటున్నారు. దీన్తో ఆలయ సిబ్బందిని సంప్రదించగా వారు కొన్ని రకాల ఫల, పుష్ప జాతుల మొక్కలు ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా స్వామివారి ఆలయ ద్వారాలకు కట్టే మామిడి తోరణాలకు ఉపయేగపడే మామిడి మొక్కలు కావాలని కోరారు. ఈ మేరకు మంగళవారం మొక్కలను ఎగుమతి చేయించి మణికంఠ స్వామి వాడపల్లి పంపి ఆలయ సూపర్నెంట్ శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా యువ రైతు స్వామి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా తనవంతుగా కొన్ని పుణ్య క్షేత్రాలకు, ప్రభుత్వం పాఠశాలలకు మొక్కలు ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు.

గోదావరి పరీవాహక ప్రాంతంలో శాంతివర్ధన సేవలు

విశాలాంధ్ర - పెద్దాపురం : ఇటీవల భారీ వరదల కారణంగా ఇబ్బంది పడుతున్న గోదావరి పరివాహక ప్రాంతంలో మండలంలోని పులిమేరు శాంతివర్ధన విభిన్న ప్రతిభావంతుల పాఠశాల తరుపున పలు సేవలందించడం జరుగుతుందని ఆ సంస్థ డైరెక్టర్ రాయవరపు వీరబాబు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకర్లకు ఓ ప్రకటన విడుదల చేస్తూ గత రెండు రోజులుగా అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం శబరి కొత్తగూడెం, కూనవరం, టేకులబోరు ప్రాంతంలోని సుమారు 250 మందికి శాంతివర్ధన, అమేజాన్, డొనేట్ కార్డు సంయుక్త ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశామన్నారు. ప్రస్తుతం మళ్ళీ వాతావరణ నేపథ్యంలో వరద ముంపు ప్రాంతాల్లో మిగిలిన మండలాల్లో సేవలందించేందుకు తమ సంస్థ కృషి చేస్తుందని వీరబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వరద బాధితులకు సుమారు రూ.1500 విలువ చేసే నిత్యావసర సరుకులతో పాటు దుప్పట్లు పంపిణీ చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ సత్య, సీజీఎం వ్యవస్థాపకులు శామ్యూల్ సుదీప్, పాఠశాల ఏఓ వేణు, రాయవరపు చైతన్య, బాబి, రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

అర్బన్‌లో విలీనంతో ఇంటిపన్నులు పెరగవు

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధింపు ప్రవేశ పెట్టిన కారణంగా నగరాలు పట్టణాలు నగర పంచాయితీలు పంచాయితీరాజ్ నుండి వేరు కాబడిన గ్రామాలకు ఇదే పద్ధతి అమలు చేయనున్న దృష్ట్యా కాకినాడ రూరల్ నియోజకవర్గంలో వున్న అర్బన్ గ్రామాల విలీనం వలన ఇంటి పన్నులు పెరుగుతాయ నేది కేవలం అపోహ మాత్రమేనని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. 2016లో గవర్నర్ ఆర్డినెన్సు ప్రకారం 2017 కాకినాడ కార్పోరే షన్ ఎన్నికలకు ముందు 8 గ్రామాల విలీనం సకా లంలో జరిపి వుంటే స్మార్ట్ సిటీ నిధులు రు.5 వేల కోట్లు దక్కేవన్నారు. నగర జనాభా పెరిగినప్పటికీ కాకినాడ విస్తీర్ణం పెరగకపోవడం వలన గతంలో ఏపియుఎస్‌పి స్మార్ట్ సిటీ నిధులు పుష్కలంగా లభించినా భవిష్యత్ ప్రయోజనాల అభివృద్ధి ప్రగతికి దోహదపడలేద న్నారు. విలీనం జరిగితే వాకలపూడి నుండి హోప్ ఐలాండ్‌కు పర్యాటక క్షేత్రం ఏర్పడే అవకాశం ద్వారా ప్రపంచ నిధులు దక్కే అవకాశం ఉంటుంద న్నారు. తూరంగి, ఇంద్రపాలెం, చీడిగ, రమణయ్య పేట, వలసపాకల, స్వామినగర్, టీచర్స్ కాలనీ ప్రాంతాలకు రోడ్లు, డ్రైయిన్లు, కల్వర్టు, వీధి విద్యుత్ స్థంభాలు, దీపాలు పుష్కలంగా ఓవర్ హెడ్ ట్యాంకులు, త్రాగునీరు సరఫరా, అదనపు పార్కులు, రైతుమార్కెట్లు మరిన్ని మున్సిపల్ మార్కెట్లు ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. రూరల్‌లో వున్న పాఠశాలలకు నూతన భవనాలు, టాయిలెట్లు, భోజన వసతి ప్రాంగణాలు, సైకిల్ స్టాండ్లు, క్రీడా మైదానాలు లభించే అవకాశం కలుగుతుంద న్నారు. జిల్లా కేంద్రంలో జనాభా 4 లక్షల మేరకు వుందని విలీనంతో 5 లక్షల జనాభా పెరిగి ఆర్థిక సంఘం గ్రాంట్లు మరింతపుష్కలంగా లభించే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా కేంద్రంలో కాకినాడ, పిఠాపురం వరకు వృద్ధి చెంది గ్రేటర్ కాకినాడ 39 గ్రామాలతో మెట్రో సిటీ అయ్యే అవకాశం కలుగుతుందన్నారు. 2016లో పంచాయితీ రికార్డులు అనధికారికంగా అప్పటి కలెక్టర్ నీతూ కుమారి ప్రసాద్ వెనక్కివ్వడం అనే సాంకేతిక సమస్య వలన 2017ఎన్నికల్లో గ్రామాల విలీనం ప్రక్రియకు కామా, పడగా దీన్ని సాకుగా చేసుకుని హైకోర్టుకు వెళ్లడం వలన విలీన మైన 42, 48 డివిజన్లు స్మార్ట్ సిటీ నిధులు రు.20 కోట్లతో వెచ్చించినప్పటికీ కోర్టు వ్యాజ్యం కారణంగా ఆ రెండు నగర సౌకర్యాలు లేకుండా ఆమడ దూరం లో వుండిపోయాయన్నారు. 2022 వరకు వున్న కౌన్సిల్ గ్రామాల విలీనం రికార్డులు వెనక్కి తీసుకు రాకపోవడం వెనుక కారణం రూల్స్ రీత్యా పాలక వర్గం రద్దవుతుందనే కౌన్సిల్ చొరవ చూపలేద న్నారు. ప్రస్తుతం సరైన సమయం ఏర్పడినందున వెనక్కి వెళ్లిన గ్రామ రికార్డులు కార్పోరేషన్‌కు తీసుకువచ్చే ప్రక్రియకు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాల్సిన అవసరం వుందని ఆమేరకు 42, 48 డివిజన్ల కేసులు వీగి పోయే అవకాశం ఏర్పడుతుందని తద్వారా 65 డివిజన్ల మేరకు బైఫర్ కేషన్ నిర్వహించి స్థానిక పాలనకు తెరదీస్తే జిల్లా కేంద్రం సర్వత్రా ప్రగతి పథంలో ముందుకు పయనించే అవకాశం ఉంటుందన్నారు. ఇందుకు తగిన కార్యాచరణ కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వేంకటేశ్వరరావు (కొండబాబు) రూరల్ ఎమ్మెల్యే పంతం వేంకటేశ్వరరావు (నానాజీ) నిర్వహించాల్సిన బాధ్యత వారిపై వుందని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణరాజు పేర్కొన్నారు. కాకినాడ అర్బన్ గ్రామాల విలీన సాధనపై విస్తృత స్థాయి సదస్సు ఏర్పాట్లు జరుగుతున్నాయని పాత్రికేయులకు వివరిం చారు. త్వరలో తేది స్థలం వివరాలు ప్రకటిస్తామన్నారు.

గ్రామాల విలీనంపై సముచిత నిర్ణయం

- సీపీఎం ప్రతినిధి బృందానికి ఎమ్మెల్యే నానాజీ హామీ
- ఎమ్మెల్యేకి 16 కోర్కెల వినతిపత్రం

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ కార్పొరేషన్‌లో ఆరు గ్రామాల విలీనంపై సముచిత నిర్ణయం తీసుకుంటామని కాకినాడ రూరల్ శాసన సభ్యులు పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) సిపిఎం ప్రతినిధి బృందానికి ఎమ్మెల్యే నానాజీ హామీ ఇచ్చారు. పార్టీ కాకినాడ రూరల్ మండల కమిటీ ప్రతినిధి బృందం నానాజీని కలిసి 16 డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు మండల కమిటీ కన్వీనర్ తిరుమలశెట్టి నాగేశ్వరరావు ఒక ప్రకటన విడుదల చేశారు. కాకినాడ రూరల్‌లో 6 గ్రామ పంచాయితీలకు గత 13 సంవత్సరాలుగా ఎన్నికలు లేకుండా ప్రజా పాలనకు దూరంగా ఉంచడటం రాజ్యాంగ విరుద్ధమని దీనితో అభివృద్ధికి నోచుకోకుండా ప్రజలు అనేక సమస్యల సుడిగుండంలో చిక్కుకున్నారని, గతంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం ప్రభుత్వమే ఈ గ్రామాలను కాకినాడ కార్పొరేషన్‌లో విలీనం చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిందని దానికి అనుగుణంగా విలీనం చేయాలని విజ్ఞప్తి చేశామని నాగేశ్వరరావు తెలిపారు. ఇటీవల పౌర సంక్షేమ సంఘం జరిపిన గ్రామ సభలలో ఆరు గ్రాముల ప్రజలు రాజకీయాలకు అతీతంగా విలీనం చేయాలనే అభిప్రాయం వ్యక్తం అయిందనీ, రాబోయే కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల నాటికి గ్రామాలను విలీనం చేసి ఎన్నికలు నిర్వహించే చర్యలు తీసుకోవాలని కోరామని తెలిపారు. ఎమ్మెల్యే ఇందుకు సానుకూలంగా స్పందించారని, ఇదే డిమాండ్ పై తాను నిర్వహించిన ప్రత్యక్ష పోరాటాన్ని నానాజీ గుర్తు చేసుకున్నారని చెప్పారు. ఇంద్రపాలెం, చీడిగ, రమణయ్యపేట, తూరంగి, వలసపాకల, వాకలపూడి గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేగా నానాజీ ఎన్నికకావడం, అధికార పక్షంగా ఉండడం గ్రామాలు విలీనంకు మార్గం సుగమం అయ్యిందని భావిస్తున్న విషయం ఆయన దృష్టికి తీసుకెళ్లినామని తెలియజేశారు.

కాకినాడకు ఆనుకుని ఉన్న ప్రాంతాలకు డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయాలని, కాకినాడకు ఆనుకుని ఉన్న చీడిగ, గంగానాపల్లి, స్వామి నగర్, రమణయ్యపేట, తూరంగి, నడకుదురు తదితర ప్రాంతాల్లో పంట కాలువలు, మురుగు కాలువలు ఆక్రమణకు గురై వర్షం నీరు, వరద నీరు పారే అవకాశం సంపూర్ణంగా ఆగిపోయి కాలనీలు రోజులు తరబడి ముంపులో ఉంటున్నాయని, తక్షణం సర్వే నిర్వహించి కాలువలన్నీ పునరుద్ధరణ చేయాలని కోరామన్నారు. కాకినాడకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో త్రాగు నీరు అందుబాటులో లేక ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, కాకినాడ కార్పొరేషన్ నీరు, పండూరు చెరువు నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం కోరింది. ఎక్కడికక్కడ కుక్కల బెడద చాలా తీవ్రంగా ఉందని, బడి పిల్లలు నిత్యం ప్రాణ హానితో సతమతమవుతున్నారని, కుక్కలకు వెక్సినేషన్, సర్జరీస్ చేసే ప్రాజెక్టుకు ప్రణాళిక రూపొందించాలని ఎమ్మెల్యేని కోరామాన్నారు.

రియల్ ఎస్టేట్స్ వ్యాపారులను నాన్ లేఔట్స్ వేయకుండా కట్టడి చేయాలి. అనుమతులు ఇస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి. కామన్ సైట్స్ రాబట్టాలి, వాటికి రక్షణ కల్పించాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఎంఎస్ఎన్ డిగ్రీ కాలేజీ వెనుక స్థలంలో స్టేడియం నిర్మాణ పనులు చేపట్టాలని, కాకినాడ రూరల్‌లో ఉన్న పరిశ్రమల్లో స్థానికులకు 75% ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చూడాలని, పెదపూడి కాకినాడ మధ్య ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని, కాకినాడ రూరల్ గ్రామాలు కలుపుతూ బస్సు సౌకర్యం కల్పించాలని, కాకినాడ రూరల్‌లో ఉన్న ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ పిజి సెంటర్‌ను మినీ యూనివర్సిటీ చేసి కోర్సులు పెంచాలని పీజీ సెంటర్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని సిపిఎం స్థానిక ఎమ్మెల్యేను కోరింది.

ఇంద్రపాలెం గోదావరి కాలువ గట్టుపై కనీస గూడు లేని వివిధ కులాల నిరుపేదలు అనేక సంవత్సరాల నుండి గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారని, వీరిపై నిత్యం బెదిరింపులు ఎదురవుతున్నాయని, బ్రతుకు తెరువు ఉపాధి రీత్యా కాకినాడకు సమీపంలో శాశ్వత ఇంటి నివాస పట్టాలు ఇచ్చి, ప్రభుత్వమే ఇల్లు నిర్మాణం చేపట్టాలని, దరిమిలా గుడిసెలు కాళీ చేసి కాలువగట్టు సుందరీకరణ చేపట్టాలని మేము అభిప్రాయపడుతున్నామనీ సిపిఎం ఎమ్మెల్యేకు వివరించింది. ఇంద్రపాలెం నుండి చీడిగ బ్రిడ్జి వరకు రోడ్డు మధ్యలో సెంటర్ డివైడర్ నిర్మించి, సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. తూరంగి అనిశెట్టి బుల్లబాయ్ రెడ్డి నగర్లో ఉన్న చెరువును ఆధునికరణకు తగిన నిధులు కేటాయించి, మంచినీటి సరఫరాకు అన్ని చర్యలు తీసుకోవాలని, తూరంగి బొడ్డు చెరువుల్లో మంచి నీటి ఫిల్టర్ బెడ్లు ఏర్పాటు చేయాలని, అల్లూరి సీతారామరాజు కాలనీలో సగంలో ఆగిపోయిన పార్క్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన బృందంలో పార్టీ నాయకులు పెద్దింశెట్టి రామకృష్ణారావు, చింతపల్లి అజయ్ కుమార్, చిట్టూరి విజయ్ కుమార్, తొట్టిపూడి రాజా, మేడిశెట్టి వెంకటరమణ, జుత్తుగ శ్రీనివాసరావు, వాసంశెట్టి చంద్రరావు, మహిళా సంఘం నాయకులు పద్మ, నాగదేవి, లక్ష్మీ ఉన్నారు.

ఎస్‌బిఐ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - అమలాపురం : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమరావతి సర్కిల్ ఏర్పడిన రోజు సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మంగళవారం స్థానిక సాయి విశ్వాస్ అస్పటల్ వైద్యుల సహకారంతో ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచ్ వద్ద వైద్య శిభిరం, అలాగే అబ్బాస్ ఆప్టికల్స్ నిర్వాహకులు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటలనే నినాదంతో రీజయన్‌లోని 44 బ్రాంచెస్‌లో ఉన్న 130 ఆఫీసులకి మొక్కలు అందజేశారు. ముందుగా వైద్య శిభిరాన్ని రీజినల్ మేనేజర్ ఎంవివి కృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జోనల్ సెక్రటరీ కానూరి సురేష్ కుమార్, చీఫ్ మేనేజర్‌లు బుసాల రమేష్, వెంకట్రావు, గంగాధర్, చక్రవర్తి, మురళీ కృష్ణ, నిర్మల, ఇతర బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

దోమల నివారణ చర్యలు

విశాలాంధ్ర-కూచిపూడి : గ్రామాలలో రోజు రోజుకీ పెరుగుతున్న వైరల్ జ్వరాలను దృష్టిలో ఉంచుకుని అధికారుల ఆదేశాలతో మంగళవా రం యద్దనపూడిలో పంచాయతీ కార్యదర్శి లోయవెంకటనాగకళావతి దోమల నిర్మూలన మందు ఎబిట్‌ను స్ప్రే చేయించారు. పెదపూడి సచివాలయం ఏఎన్ఎం కే బుజ్జి ఆధ్వర్యంలో బ్లీచింగ్ సున్నం చల్లించారు. ఈ కార్యక్రమా లను సర్పంచ్ ఒక బాలకృష్ణ పర్యవేక్షించారు.

ఉద్యాన రైతులకు రాయితీ బకాయిలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఉద్యాన పంటలకు సంబంధించి 2022-23, 2023-24 సంవత్స రానికి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్.కె. ఈ.వై) పథకం క్రింద అవనిగడ్డ, మోపిదేవి, నాగాయలంక, కోడూరు మండలాలలోని రైతులకు సబ్సిడీ బకాయిలు విడుదల అయ్యాయ న్నారు. మొత్తం 138 మంది రైతులకు గానూ 62 హెక్టారుల విస్తీర్ణంలో 7,94,756 రూపా యలు ప్రభుత్వం విడుదల చేసిందని మంగళ వారం ఉద్యాన వన శాఖ అధికారి ఎన్ రమేష్ విలేకరులకు తెలిపారు. రైతులు మీ యొక్క పంట ఫోటో మరియు బ్యాంక్ ఎకౌంట్ జిరాక్స్ కాఫీలను మీ విఎఎలకు గానీ, విహెచ్ఎ లకు గానీ వెంటనే అందచేయాలన్నారు. ఉద్యాన పంటలు సాగు చేసే రైతులు రాయితీ కోసం దరఖాస్తు చేసుకోవాలని రమేష్ సూచించారు.

11,12,13 తేదీల్లో హర్ ఘర్ తిరంగ్ యాత్ర

విశాలాంధ్ర - అమలాపురం : స్వాతంత్ర వేడుకలలో భాగంగా ఈ నెల 11,12 13 తేదీలలో హర్ ఘర్ తిరంగ యాత్ర నిర్వహిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాధ రాజు తెలిపారు. మంగళవారం అమలాపురం ప్రెస్ క్లబ్‌లో భారతీయ జనతా పార్టీ అమలాపురం పార్లమెంట్ జిల్లా సమావేశం జిల్లా అధ్యక్షులు యాళ్ళ వెంకట రామ మోహన్ రావు(దొరబాబు) అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సంఘటన మంత్రి మధుకర్‌జీ, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథ రాజు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అయ్యాజీ వేమ మానేపల్లి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథరాజు మాట్లాడుతూ ఈనెల 11,12,13వ తారీకున హర్ ఘర్ తిరంగ్ యాత్ర. 12,13,14న దేశ, రాష్ట్ర నాయకుల విగ్రహాలను శుభ్రపరచడం, పులతో అలంకరించడం. 13, 14, 15 తేదీలలో హర్ గర్ తీరంగ్, బూత్ లెవెల్‌లో ప్రతి ఇంటి పై జాతీయ జెండాను ఎగుర వేసే కార్యక్రమం. 14వ తారీఖున "విభజన విభీషక్ సంఘటన అభియాన్" దేశ విభజన సమయంలో రక్తం చిందించిన నాయకులను స్మరించుకుంటూ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న నాయకులను సన్మానించే కార్యక్రమాలు నిర్వహించడం చెయ్యాలని కాశీరాజు తెలియజేశారు. అయ్యాజీ వేమ మాట్లాడుతూ తిరంఘ్ యాత్రలో ప్రతి మండలంలో కార్యకర్తలు 200 మోటర్ సైకిల్స్‌కి జాతీయ జాండలు కట్టుకుని యాత్ర చెయ్యాలని, బిజెవైమ్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమాలు అన్నిటిలోను పార్టీ కండువా లేకుండా యువకులు అత్యాధికాంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. బిజెపి జిల్లా అధ్యక్షులు యాళ్ళా దొరబాబు మాట్లాడుతూ, ప్రతీ మండలంలో వున్న పెట్రోల్ బంక్ యాజమానుల సహాయంతో ప్రతీ వాహనానికి జాతీయ జెండాను కట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జరిగే జండా వందన కార్యక్రమాలలో బిజెపి నాయకులు, కార్యకర్తలు విధిగా పాల్గొని దేశ సమగ్రతను చాటి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి పొట్లూరి రామ్ మోహనరావు, జిల్లా ఇన్చార్జి ఇళ్ళ సత్యనారాయణ, కర్రి చిట్టిబాబు, సీనియర్ నాయకులు ఆర్‌వి నాయుడు, పాలూరి సత్యానందం, ఆడబాల సత్యనారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లా పవన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు మోకా వెంక సుబ్బారావు, ఇళ్ళ వెంకటేశ్వరరావు, గణిశెట్టి వేంకటేశ్వర రావు, చీకరమెల్లి వెంకటేశ్వరరావు, బిల్డింగ్ వర్కర్స్ సెల్ కన్వీనర్ ఆకుల వీరబాబు, దూరి రాజేష్, చెరుకూరి గోపాల కృష్ణ, కొనా సత్యనారాయణ, జి రవి కుమార్, సిహెచ్ రాంబాబు, ఆకుమర్తి బేబీ రాణి, యనమదుల రాజ్యలక్ష్మి, కన్వీనర్ చిట్టూరి రాజేశ్వరి, ట్రెజరర్ గ్రంధి నానాజీ, అధికార ప్రతినిధి మాలే శ్రీనివాస్, పార్టీ జిల్లా కార్యదర్శిలు, వివిధ మోర్చాల జిల్లా అధ్యక్షులు విల్ల దొరబాబు, చిలకమర్రి కస్తూరి, కొండేటి ఈశ్వర్ గౌడ్, పునుగుపాటి శ్రీనివాస్, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి బొంతు శివాజీ, ఉపాధ్యక్షులు ఏస్ శాంతి, అసెంబ్లీ కన్వీనర్లు, కో- కన్వీనర్లు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా జక్కంపూడి

విశాలాంధ్ర - రాజానగరం : పెద ప్రజల కోసం తమ తండ్రి చేసిన పోరాటాలు, అందించిన సంక్షేమాలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. దివంగత మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు 71వ జయంతినీ పురస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాల్లో జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.దీనిలో భాగంగా మండలంలోని శ్రీకృష్ణపట్నం గ్రామంలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తొలుత రామ్మోహనరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత మహానేత వైఎస్ఆర్ మరియు దివంగత మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు స్నేహ బంధాన్ని వివరించారు. తమ తండ్రిని స్ఫూర్తిగా తీసుకుని తాను, తనతో పాటు తమ కుటుంబ సభ్యులు రాజకీయాల్లోకి వచ్చామని,ఆయన చూపిన బాటలోనే నడుస్తామన్నారు.జిల్లాలోని ఏ మారుమూల ప్రాంతంలోనైనా పెద ప్రజలకు ఏ చిన్న కష్టం వచ్చిన ముందుగా వారి సమస్యలకు అడ్డుగా నిలవడంతో పాటు వారికి న్యాయం జరిగేవరకు పోరాడే వారని గుర్తుచేశారు. ఒక సామాన్య కార్యకర్తగా రాజకీయాలలోకి తన ప్రస్థానాన్ని ప్రారంభించి,రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా ఎదగడం జరిగిందన్నారు. రావడం జరిగిందని దివంగత నేత జక్కంపూడి రామ్మోహన్ రావు గారిని ఆదర్శంగా తీర్చుకుని మా కుటుంబ సభ్యులంతా ఆయన చూపిన బాటలోనే నడుస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు రాజానగరం మండలం శ్రీకృష్ణపట్నం గ్రామంలో ఘనంగా స్వర్గీయ జక్కంపూడి రామ్మోహన రావు 71 జయంతి వేడుకలు జక్కంపూడి రాజా మాట్లాడుతూ తన తండ్రి గారి రాజకీయ ప్రస్థానం అంతా దివంగత నేత వై.ఎస్ రాజశేఖర రెడ్డితోనే కొనసాగడం జరిగిందన్నారు.తన తండ్రి జక్కంపూడి రామ్మోహన్ రావు ఒక సామాన్య కార్యకర్తగా రాజకీయాలలో తన ప్రస్థానాన్ని ప్రారంభించి, రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా ఎదగడం జరిగిందన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో ఏ చిన్న ఉద్యమనికిగానికి పోరాటానికి గాని పిలుపు నిచ్చిన ఆ కార్యక్రమానికి తన భుజస్కందాల మీద వేసుకొని జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా అమలు చేసిన సంఘటనలు గుర్తు తెచ్చుకున్నారు.అనంతరం అభిమానుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి తీపి మిఠాయిలు అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మందారపు సీతారత్నం వీర్రాజు,జడ్పిటిసి సభ్యులు వాసంశెట్టి పెద్ద వెంకన్న, నాయకులు కొలపాటి వెంకన్న,మరుకుర్తి వెంకటేశ్వర రావు, రాజానగరం సర్పంచ్ కుందేటి ప్రసాద్,వైస్ సర్పంచ్ కొల్లి వీర్రాజు,నాయకులు ప్రగడ చక్రి,కొండపల్లి దుర్గారావు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రసాయన మందులు వాడకం తగ్గించాలి

విశాలాంధ్ర-పమిడిముక్కల: రైతులు తమ పంట పొలాల్లో విచ్చలవిడిగా రసాయన ఎరువులు మందులు ఉపయోగించరాదని చిట్టచివరి అస్త్రం గానే వాటి ఉపయోగించాలని కేంద్ర మొక్కల సంరక్షణ ఉద్యాన మరియు వ్యవసాయ శాఖాధికారి బొల్లి వేణు బాబు అన్నారు. మంగళవారం మేడూరు, కృష్ణాపురం గ్రామాల్లోని రైతులకు కేంద్ర సమగ్ర సస్యరక్షణ కేంద్రం విజయవాడ, వ్యవసాయ శాఖ సంయుక్తగా రైతు క్షేత్ర పాఠశాల కార్యక్రమం నిర్వహించారు. పంట పై జీవ సంబంధ చీడపీడలు నాశన కారులైన ట్రైక్గ్రామ్ మరియు లింగార్షక బుట్టలు, వివిధ రకాల పురుగుల నివారణకు జిగురు రంగు అట్టలని వాడటం ద్వారా పంటలను సంరక్షించుకోవచ్చున్నారు.జీవ శిలీంద్ర నాశిని ఉపయోగించటం వలన ప్రయో జనాలను రైతులకు అవగాహన కల్పించారు. రైతులు వారి వారి పొలాల్లో చీడపీ డలు త్వరిత గతిన గుర్తించి వాటి నివారణకు సత్వర చర్యలు, సలహాలు కు డిసిపి క్యూ ఎస్ వారు రూపొందించిన ఎన్.పి.ఎస్.ఎస్.(నేషనల్ పెస్ట్ సర్వైవెన్స్ సిస్టం) అనే చరవాణి అనువర్తనం ఎన్పిఎస్స్ యాప్ అందుబాటులో తెచ్చారని దీనిని రైతు లు ఉపయోగించు కోవచ్చుని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు టి.ప్రేమ్ రం జిత్, సురేష్ స్థానిక ఎ.ఓ.గణేష్ రెడ్డి వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యవసాయ పనులపై అవగాహన

విశాలాంధ్ర-గుడివాడ : కష్టించి వ్యవసాయ పనులు చేసే రైతులపై నేటి చిన్నారు లకు గౌరవం పెంపొందించేలా శ్రీ సాయి షైనింగ్ స్టార్ పాఠశాల ఆధ్వర్యంలో మంగళ వారం విద్యార్థులకు వ్యవసాయ పనులపై అవగాహన కల్పించడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ లింగమనేని స్రవంతి అన్నారు. స్థానిక బైపాస్‌రోడ్డులోని శ్రీ సాయి షైనింగ్ స్టార్ పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యవసాయ పనులపై అవగాహన కల్పించేందుకు దొండపాడురోడ్డు లోని వ్యవసాయ క్షేత్రంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని స్వయంగా నాట్లు వేసి రైతుల వద్ద నుండి పలు వ్యవసాయ సందేహాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ లింగమనేని జగదీష్, పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షోభంలో చేనేత పరిశ్రమ

విశాలాంధ్ర బ్యూరో - మచిలీపట్నం : చేనేత పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో పడింది. అనేక చేనేత సంఘాలు నష్టాల ఊబిలో కూరుకుని, బయటపడే స్థితి కనిపించకుండా పోయింది. అనేక మంది కార్మికులు ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిపోయారు. చేనేత సంఘాలకు ప్రతి ఏటా నాబార్డు ఆధ్వర్యంలో కేడీసీసీ బ్యాంకు వారు పెట్టుబడుల కోసం రుణాలు మంజూరు చేస్తారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆదేశాలతో జిల్లాలోని అన్ని సంఘాలకు కలిపి 2024-25 సంవత్సరానికి రూ.11.17 కోట్ల రుణాల మంజూరుకు చర్యలు తీసుకున్నారు. ఆయా సంఘాలకు రావలసిన వస్త్ర రాయితీ గత ఐదేళ్లుగా వైకాపా ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో వడ్డీలు కట్టలేక సంఘాల ప్రతినిధులు ఆందోళన పడుతున్నారు. వస్త్ర ఉత్పత్తికి సంబం ధించి సంఘాల వస్త్ర ఉత్పత్తి సామర్థ్యాన్నిబట్టి పెట్టుబడికోసం కెడిసిసి బ్యాంకు రుణాలను మంజూరు చేస్తుంది. నాటి వైకాపా ప్రభుత్వ పాల కుల నిర్లక్ష్యంతో ఉన్న వాటిలో అక్కడక్కడ ఒకటి, రెండు సంఘాలు మినహా మిగిలిన సంఘాలన్నీ నష్టాల్లో కూరుకుపోయాయి. ఉత్పత్తి చేసి విక్రయించిన వస్త్రాలపై ఇచ్చే రాయితీని గత ఐదేళ్లలో ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. ప్రస్తుతం చేసిన ప్రతిపాదనల ప్రకారం గూడూరు మండలం పోలవరంలోని శ్యామ్ ప్రసాద్ చేనేత సహకార సంఘానికి రూ.1.09 కోట్లు రుణం అందాల్సి ఉండగా, ప్రభుత్వం నుండి రావాల్సిన వస్త్ర రాయితీ రూ.88 లక్షలు ఉంది. రెండు వర్గాల్లోని అన్ని సంఘాలకు కలిపి వస్త్ర రాయితీ బకాయిలు దాదాపు రూ.10 కోట్ల వరకు ఉన్నాయి. సకాలంలో నిధులు విడుదల చేస్తే తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లిస్తామని, ప్రస్తుతం ఆ పరిస్తితి లేకపోవడంతో వడ్డీలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని చేనేత కార్మికులు వాపోతున్నారు.